పీఠిక

ఆర్యులారా!

యీచిన్న పొత్తంబున శ్రీయుష్మాకక్షేత్ర మహాత్మ్యమంతయు సంక్షిప్తంబుగ వ్రాసినాడను. ఇందలి గాథ జగద్విదితమగు నదియే కాని ప్రమాణంబగు నే గ్రంథముం గాంచి వ్రాయఁబడినది కాదు. కాన నిం దేమి పొరపాటులున్నను సన్నుతమింపఁగ నందులకుఁ బ్రార్థించుచున్నాడను.

నాయందు శిష్యవాత్సల్యముంచి యీగ్రంథమును సాంతముగాఁ బరిశీలించి నాసందేహములఁ బాపిన శ్రీకుకవీంద్రఘటాపంచానన విద్వత్కవిబాలకలానిధి బాలసరస్వతి శతావధానులగు బ్రహ్మశ్రీ తిరుపతి వేంకటేశ్వర కవీంద్రుల కనేక వందనంబులాచరించుచున్నాను.

ఈగ్రంథరచనకు, నాకత్యంత సహాయముం గావించి నన్నుఁ గృతార్థుఁ జేసిన శ్రీమాన్సకలగుణసంపన్నులయిన గొట్టుముక్కల లక్ష్మీనృసింహాచార్యులవారలకును, మ॥ రా॥ శ్రీ పుల్లగంగరాజదొరవారికిని నాకృతజ్ఞతాంజలులు.

కాకినాడ 1-3-17

ఇట్లు విద్వజ్జన విధేయుఁడు,
గండికోట బాబూరావు.

ఓం

శ్రీ వేంకటేశ్వరాయనమః

శ్రీయుష్మాకక్షేత్రమహాత్మ్యము.

శా. శ్రీయుష్మాకపురంబునన్ బరఁగుసు
క్షేత్రంబునన్ దాపసుల్
శ్రేయఃంబౌ భజనాళిసల్ప దివిజుల్
సేవింపఁజెన్నారనల్
చాయల్ దుందుభులెల్ల వేడ్క మొఱయన్
జానొప్పు సద్భక్తిపో
షాయత్తుండగు వేంకటేశ్వరునినే
ప్రార్థింతునెల్లప్పుడున్.

తా. మునీంద్రులు భజనలుసేయఁగా దేవతలు గొల్వఁగా నాల్గుపక్కల భేరీమృదంగాది నాదంబులు మ్రోయఁగా శ్రీయుష్మాక యనఁబడు సుక్షేత్రంబున నొప్పు వేంకటేశ్వరు నెల్లప్పుడు

నేను ప్రార్థించెదను.

చ. వరశుగునాల్గు వేదముల
◆ వంచనచేఁదన చెంతనుండిన
ద్వరముగఁ దొంగిలించికడుఁ
◆ బాపముఁ గొంగునఁ గట్టుకొన్న యా
పరుషుని రాక్షసాధముని
◆ బాపినిఁ గోపినిఁ గూళ సోమకా
సురు నెటులైనఁ గూల్చ మధు
సూధను వేడెన జుంజుభక్తిమై.

తా. బ్రహ్మదేవుని నాల్గువేదములను దొంగి
లించుకొని పోయిన సోమకాసురునిఁ జంపుటకు
విష్ణుమూర్తిని బ్రహ్మదేవుఁడు వేడుకొనెను.

ఉ. వైదికమార్గముల్ నిలుపు
◆ వాఁడవు భక్తుల బ్రోచువాఁడవే
దీ! దయఁజూపవే! పరమ
◆ దీనుఁడనా మొఱ నాలకించుదా
సోదర! దీనపోషణ! మ
◆ హోన్నత సద్గుణ! నన్నుగాచినీ
వేదరిఁ జేర్చువాఁడవని
◆ యెంచితి నిన్ను భజించితిన్ హరీ!

తా. శ్రీహరీ ! నీవుభక్తులరక్షించు వాఁడవని
యు దీనులను బోషించువాఁడవనియు యెఱిఁగి నిన్నే
గొల్చుచున్నాను. కావున నన్నుఁగాపాడుము.

సీ. ఎండచేఁగడుడస్సి • పండియుండిన
వానికమృతసరోవరం • బందినట్లు
చలిచేతవడఁకియు • చ్ఛ్వాసలూడిన
వానికరుణకిరణాకర • మందినట్లు
లప్పలలోమున్గి • యలసెడువానికిఁ
జిరుతైనయొకతెప్ప • దొరకినట్లు
లాలుబిడ్డలపోష • ణార్థమర్థవిహీను
చేతనిధానముల్ • చిక్కినట్లు

గీ. లాపదలుసంభవించిన • యట్టివాని
కబ్జనాభ ! నీపదసేవ • యబ్బెనెల్ల
నాదుపుణ్యావశంబునఁ • గంటిఁగాన
నన్నుబ్రోవంగదయ్యయో • నళిననేత్ర!

తా. కష్టంబున నున్నవానికి నీయొక్కపాదము
లసేవ సంప్రాప్తంబగుట యెట్టిదన: నెండచే బడ
లికఁబడిన వానికి నమృతసరస్సు చిక్కినట్లును, చ
లిచేత మరణసన్నద్ధుఁడైనవానికి సూర్యకిరణమబ్బి
నట్లును, నీటిలోఁ బడికొట్టుకొనువానికిఁ దెప్పదొర

కినట్లును, నిఱుపేదకుని ధానములు గల్గునట్టులు నొ
ప్పను అట్టినీసేవను నాపుణ్యవశంబునఁగాంచి తిని
గాననన్నుఁ గటాక్షింపుము.

చ. అనినుతువంగ విష్ణుఁడు మ
♦ హామదమొంది ''సెబాసు ! పుత్రి! నీ
మనమునఁగల్గు వాంఛలిక
♦ మానకొసంగెదవిమ్మనీవుచ
య్యానసరుదేఁరమ్మగను
♦ మల్లెవె ! బంధునరస్సునందు మ
జ్జనమొనరించినన్ దలఁచి
♦ చాలతవంబొనరింపుమప్పుడున్.

తా. అని బ్రహ్మ వేడుకొనఁగా విష్ణుఁడు సంత
సించినవాఁడై యాతనిని బంధు సరస్సునందు
స్నానమాడి తపంబొనరింపుమనియు.

క. వచ్చెదనీతపమునకై
మెచ్చెదనట్టుపై నినీకు ♦ మేలెంచెదనే
నిచ్చెదనీకోరినవర
మచ్చెరువింకేల వెడలు ♦ మనుచున్ బలికెన్

క. అనిచెప్పిహయగ్రీవం
బునారసింహానుమతియు ♦ ముదములరంగా

ఘనమగునష్టాక్షరియు౯
మనమునఁజోధించిచెప్పి • మంత్రితియము౯.

తా. అప్పుడు నేనువచ్చి నీవుకోరిన వరంబి చ్చెదనని, హయగ్రీవము, నారసింహము, నష్టాక్ష రియనెడు మూడుమంత్రంబులు బ్రహ్మ కుపదే శించెను.

ఉ. అంతటఁబంకజాసనుఁడ
• హా"యనిసత్వరతాభిగమ్యుఁడై
పంతముఁబట్టినట్టులల
• బంధుసరస్సును గాంచి వెంటనే
సంతస మొందమజ్జనము
• సత్ప్రియభీష్టములొందనెంచియ
త్యంతసుభక్తిమార్గమున
• నచ్చటఁజేసెఁదపంబుశ్రీర్థమై.

తా. అంతట నాబ్రహ్మ బంధునరస్సునుగాంచి యందు స్నానంబుఁజేసి తత్తీరంబున మిగుల భక్తితోఁ దపంబుఁజేయుచుండెను.

చ॥ అటుచనెనేండ్లుఁబూండ్లుతుద
• కప్పుడునొక్కదినంబునందుఁదాఁ
బటుతరసంభ్రమంబాదవ

• బ్రహ్మను లెమ్మనియానతిచ్చి యా
కుటిలుని సోమకాసురునిఁ
• గూల్చెదనంచుఁ బ్రతిజ్ఞఁ బల్కి యు
చ్చోటు విడి యేగెఁ దక్షణము
• చోద్యమె సంగముకుందుఁ డంతలో

తా. అంతఁ గొంత కాలమయిన తరువాత విష్ణుఁ డచ్చట సాక్షాత్కరించి బ్రహ్మకోరిక నెరవేర్తునని చెప్పి వెడలెను.

మ. కనులన్ విప్పి యజుండు నేగెను మహా
• కాంక్షన్ నిజాగారమున్
గనియచ్చోటను నాల్గు వేదముల నెం
• తన్ గూర్మిలోఁ గాంచిన
మ్మనమందెంతయు హర్ష మొందెనహా! యు
• ష్మాకే మహాక్షేత్రమం
చును దా జెన్ దనలోకమెల్లఁ బలువుర్
• సొంపార నాలింపఁగన్.

తా. పిదప నాబ్రహ్మ తనలోకంబున కేగి తన వేదంబుల నందుకొని సంతసించినవాఁడై యుష్మాకే గొప్పక్షేత్రమని యెల్లవారలకుఁ దెల్పెను.

చ. వేఁడపడిఁ గశ్యపుండు పటు

♦ భంగులవిష్ణునిఁగొల్వఁబోయి "యో
సదమలచిత్త ! నాకయి యొ
♦ సంగుము కోరినకోర్కె నొందునీ
పదయుగమెప్పుడున్ మఱచు
♦ వాఁడనుగాను భవద్వ్యక్షేయుఁడన్
ముదమలరన్ గటాక్షమున
♦ బ్రోవుమునన్ని దెలోకరక్షకా!"

తా. తరువాతఁ గశ్యపుండుఁ గూషవిష్ణుని గుఱించి యనేకరీతులఁ బ్రార్థింపఁగా.

చ. అనుటయు నజ్జగద్వరదుఁ
♦ డాద్విజపుంగవుఁగాంచినీవుకో
రినవరమద్భుతంబగు స
♦ రేయిటుసేయుముబంధుసాగరం
బునజలకంబుసల్పికడుఁ
♦ బూనికతోడఁ దపంబొనర్చినన్
ఘనమగునీవరంబిడద
♦ గ్రక్కునఁబ్రహ్మనియానతిచ్చినన్

తా. ఓకశ్యపా ! నీవు బంధుసరస్సు నందు స్నానంబు సల్పి యచ్చట నన్గూర్చి తపమొనరించిన నేనచ్చట కరుణించి నీకోరిన కోర్కె నొసంగెద

నని చెప్పుటయు.

ఉత్సాహము.

పరమభక్తితోడ నతఁడు • బంధుసాగరంబునన్
బరఁగఁ బానమాడుచుఁ ద • పంబు సేయుచున్నిరం
తరము మాధవున్ మనంబు • నన్ దలంచుచుండ శ్రీ
ధరుఁడు వచ్చె నొక్కనాఁడు తాల్మి పుట్ట వేగునన్.

తా. అంతటఁ గశ్యపుండు బంధుసాగరంబున జలకమాడి విష్ణుని ధ్యానింపఁగా నొక్కనాఁ డాతఁడఁ చోప్రటుకరుఁగొంచి.

తా. ఇట్లు సాక్షాత్కరించిన నారాయణునియెదుట నక్కాశ్యపుఁ డత్యంత వినయవిధేయతలతో ముకుళితాంజలుఁడై.

సీ. ''దేవాదిదేవ! నీ • దివ్యప్రభావంబు
మెందుగాఁ గనుట ధ • న్యుండనైతి
భక్తరక్షక! నీదు • పదధూళిసోకనే
నిండారనిక పావ • నుండనైతిఁ
నార్తపోషణ! నీకృ • పార్ద్రవీక్షణజాల
వృష్టిచేలోకకో • విదుఁడనైతిఁ
గరుణాలవాల! నీ • కాంచనాంబరమాను
రుచులచేజ్ఞానతం • తుండనైతిఁ

గీ. కోర్కెనడిగెదేని మనమునఁ • గుతుకమూర
నాశ చేకూరఁ దనమిత్రపత్ని • యాసమూరి
• ఘనతపశ్శ్రీజేరకన్నుండు • కలవు సేరి
నయముమీఱ సిక్కపమ్ము ... • గుణములు సేర.

తా. "ఓ జీవా! నిన్నుఁ గాంచుటం జేసెను, నీవు పాపమూలి పోనుటచేతను, నీకటాక్షవీక్షణములు నా పయిఁ బడుటం జేసెను నేను మిక్కిలి ధన్యుండనైతి. నాకిప్పుడు వరమిమ్ము" నేనుకొనెను.

ఉ. నాయనిచె కన్యవానికిని
• నంగనికకశ్యపునాడించిచి "నీ
వివిగ్రమేంగనదంచి
• యింతిఁగఘోరతపంబునేయ న
ద్భావముతోడఁ జెల్పు" మన
• "దానవహాంతక! దోర్బలంబుగ న
నీవలెనొప్పు నొక్కసుతు
• నిడఁగ దయించుము" మటంచుగోరఁగన్

తా. అప్పుడు కేశవుండు కశ్యపుంజూచి "నీ కోర్కెయెద్ది" యని యడుగంగా నతండు "నిన్నుఁ బోలు నొకకుమారుని దయచేయుము" మనినోడంగా.

జ. నె. వల్లెయనుచుమునికి • వాదవనాగాఁ...

దృశ్యుఁడగుడు వేడ్కఁ • గశ్యపుండు
చని నిజసతిఁ గూడి ♦ సరగునఁ గేశవుఁ
బోలు నొక్క ముద్దు • పుత్త్రుఁ గనియె.

వ. అందులకు మాధవుండు సరేయని యదృశ్యుఁడగుటయుఁ గశ్యపుండు నిజస్థానంబునకేగి తనకొక పుత్త్రకారము విష్ణుమూర్తిం బోలు నొక్క కుమారుం గాంచెను.

మ. అతఁడే పిమ్మట వామనాఖ్యుఁడయి లో
• కైకప్రఖ్యాతుఁడై
యతిసూక్ష్మంబుఁ ద్రివిక్రమంబునయి యొ
♦ ప్పారెం భళీ ! యిట్టి క్షే
త్రతటాకంబున నీ ధరాధరము చెం
♦ తం గల్గు భూమిప్రభా
తతు లెవ్వండు నుతిసేయఁగా సలవిగే
♦ ధాత్రీప్రదేవాదికిన్ .

వ. ఆజన్మంబున శిశువై తర్వాత వామనమూర్తి యయి యెల్లరచేఁ బూజితుండయిన మహాత్ముఁడు. కాబట్టి యిట్టి క్షేత్రమహిమను బొగడుటకు బ్రహ్మాదిదేవతలకైన శక్యముగాదు.

ఉ. లోకము లెల్లఁ గుక్కిటము

• లోయన రేయింబవళ్ళు బిగ్గను
ష్ట్రకమొగొప్ప క్షేత్రమని
• మాటికిమాటికిఁగూయుచుండఁగా
మూకలుగానుగుప్పలంగ
• ముచ్చటనొందుచు నెల్లవారలా
హా ! కనుఁగొందమంచుఁగని
• యచ్చెరువొందుచునుండిరంతలో

తా. ఉష్ట్రకమే మహాక్షేత్రమని లోకము లన్నియు విస్తారముగాఁ జెప్పకొనుచుండుటఁ జేత ననేకులు వచ్చి యామహిమంగని యాశ్చర్యపడు చుండఁగా.

సీ. ఖగకులేంద్రుఁడుఁగూడఁ • గనుఁగొనం
బుత్తెంచిసాగరంబునుగాంచిసంభ్రమంది
నగుక్షేత్రమనియెంచి • శాసంబుసేసిమాధవుఁ
గూర్చిఘోరమా • తపమొనర్చి
భావంబునఁజాల్చి • పలుభంగులఁ దేవదేవుని
బ్రార్థింప • దివ్యముగను
సుముహూర్తమునమధు • సూధనుండాకస్మి
కముగనాతనికి సా • క్షాత్కరించి
గీ. ''మెచ్చినాదనీతపమున • కిచ్చెదనిక

నీవు కోరినవరము నం • దియము లేదా
టంచు బల్కినగరుడుడు • హర్షమొంద
యంబుజాక్షునియెదుటబ • ద్ధాంజలుడయి

తా. గరుత్మంతుడుగూడ నీక్షేత్రమహిమం బుగాంచనేతెంచి దయాబంధుసాగరంబున స్నానమాచరించి ఘోరతపంబుసేయుగా లక్ష్మీనాథో హరుండాతని కట్టెదుట సాక్షాత్కరించి "నీతపంబునకుసంతోషించితిని నీమనోరథంబుదెల్పు" మనుటయు నందులకు గరుడుండు చేతులుజోడించి

ఉ. "నిరతంబుగ భవదీయపాదయుగళిగ
• జేపట్టియున్నాడనగ
గరుణ బాలనముంచినన సరియె, కుం
• దక నీటిలో ముంచినగ
నరిమోసారెక్కొయుందునాకుగదో
• శౌరి! ప్రసాదింపునా
వరపక్షద్వయమందునెల్లపుడు నం
• వాసంబుగానుండుమా."

తా. సర్వేశ్వరా! యెల్లప్పుడు నీపాదంబులునమ్మియున్నాడను. నీకృపాపాత్రుడనుగాన నెప్పుడును నీవు నాతెక్కలపై నధిష్ఠించియేయుండుటకు

గాను గోరుచున్నాడను.

శా. అంచన్ బల్కినఁ గాంచనాంబరుఁడు మే
 • లంచన్ వీరంబు చూచి బో
ధించెన్ "పక్షికులాగ్రగణ్య! యిదె! నే
 • నెంతున్ సతిన్ గూడిసి
కించన్ మానుముఘోటకంబుపయిర
 • క్కిన్ వత్తు నిచ్చోటు రా
జించున్ క్షేత్రముగాఁగ నెల్లరకు ని
 స్సీమ" యంచుం దానేగెన్.

తా. అని గరుత్మంతుఁడు పల్కఁగా విష్ణుఁడా
తనిమాటల నాలించి "పక్షికులావతంసమా!
నీవు కోరిన వరంబొసంగితిని. నేనిప్పుడుపోయి వెం
టనే లక్ష్మితోఁగూడ గుఱ్ఱముపై నెక్కి యిచ్చొట
కు వచ్చెదను. ఈస్థలము దివ్యక్షేత్రంబగు" నని
నుడివనియె.

గీ. కృతయుగమున బంగరుకొండ • క్రియాగ్రుడుఁడు
 దన రెరజిత్రాద్రిమాడ్కి ద్రేతాయుగమునఁ
 దామ్రమయమయినట్టులు • ద్వాపరమునఁ
 గలియుగమునఁ బాషాణంబు • కరణిమిగుల

తా. అట్లచ్చట గరుత్మంతుఁడు దేవుని రాక

కయి కృతయుగంబున బంగారుకొండరూపంబునను త్రేతాయుగంబున వెండికొండ యాకారమును గను ద్వాపరంబున తామ్రపర్వతముమాడ్కిని గలియుగంబునఁ బాషాణంబు విధంబున నచ్చోటనుఁగాను కొనియుండె.

చ. పిదపముదాఁ వేడ్కమెయిఁ
• జెరియసిశ్రీసతితోడఁ గూడి స
మ్ముదమున వేటమార్గమునఁ బో
• వుచు శ్వేతహయంబునెక్కి సొం
పొదవఁగఁ గొండరూపము న
• నుండినయాఖగనాథుమీఁదఁ దా
సదయమనంబున వసించి
• సన్నుతిసేయఁగనెల్ల దేవతల్

తే. గీ. అచట ఖగరూపమున నున్న • యట్టియుష్ట్ర
మునివరేణ్యులకప్పుడు • మోదమిచ్చి
శ్రీలు మేలని గరుడుని • మెచ్చుకొనుచు
క్షేత్రమధ్యంబునకుదయ • చేసె నెలమి.

తా. తరువాత విష్ణుఁడొకనాఁడు వేటమార్గంబున లక్ష్మీసమేతుఁడయి శ్వేతాశ్వమునెక్కి వచ్చుచు నచ్చోఁ గొండరూపంబు ధరించిన గరుత్మం

తునిపై నధిష్ఠించి యచ్చోటఁ దపంబులు సల్పు
చుండిన మునివరుల కెల్లరకు మోక్షంబొసఁగియా
క్షేత్రమధ్యభాగంబునకు వేంచేసెను.

తదనంతరమున—

ఉ. నారదమౌనిచంద్రుఁడు ఘ ♦ నంబగు క్షేత్రములెల్లఁ గాంచి సం
చారముఁ జేసి యొక్కెడ ♦ సంబునబంధుపదస్సుఁ జూడఁగాఁ
గోరికఁ గల్గి వచ్చి యట ♦ కుక్కగనులారఁగన్నుల పంచేంద్రి
మీఱినభక్తితోఁ గనిని ♦ మీలితలోచనుఁడౌచు నాత్మలో

తా. ఇమ్మట నొకకోటున్న నారదుఁడు సకలది
వ్యక్షేత్రంబులు సేవించి తన్మార్గంబున నీబంధురపద
స్సుంగాంచఁ గుతూహలుండయి ప్రవర్తించి యిం
దుంగల యెల్లవింతలనరసి సర్వేశ్వరుంగూర్చియు
నక్షేత్రమహాత్వంబుఁగూర్చియు నాత్మలో

సీ. పంకజాసనుఁడుముష్ట ♦ బరమభక్తి నిష్ఠఁ
గూర్చితపముఁ జేసి ♦ కోటిసంఖ్యలు
దేవతారాధ్యుఁడౌ ♦ దివ్యసుధాంశునగని

పుండుపరంబు ♦ గనినచోటు
ఖగకులేంద్రుండునగా ♦ కారంబుదాల్చి
శ్రీపతిఁబైనిడుకొని ♦ పరఁగుచోటు
మునివరుల్ పలుతపం ♦ బులునల్పిసంకల్ప
సిద్ధులైమోక్షంబుఁ ♦ జెందుచోటు
గీ. ననుప మానది వ్యవస్థా ♦ వాతిశయము-
తోడసంతతంబునుదులఁ ♦ దూగుచోటు
నిట్టియుపమ్మాకసుక్షేత్ర ♦ మించుకైన
నలవియగునేకొ వర్ణింప ♦ నలువకైన

తా. బ్రహ్మ విష్ణునింగూర్చి భక్తితోఁదపముఁ జేసినచోటును, దేవతలచేతఁ బూజింపఁబడునట్టి కళ్యపుండు విష్ణునిచే వరంబుఁ బొందినస్థలమును, గరుత్మంతుఁడు గొండరూపంబుఁదాల్చి మాధవుని తనమీఁదనుంచుకొన్నతావును, ననేకఋషులు ఘోరతపంబులాచరించి మోక్షముంగనిన నీవు యు సాటిలేనటువంటి మహాత్మ్యంబుఁగల ప్రదేశం బునునగు నట్టి యుపమ్మాక మహాక్షేత్రముయొక్క యామహాత్మ్యంబు నెంచుటకు బ్రహ్మదేవునికైనను శక్యముకానేరదు.

మ. అనుచున్ మెచ్చుచునమ్మునీంద్రుఁడటనా

నాథుల్ నడిఁ జల్పి, విష్ణుని సేవింపనగంబు నెక్కి
కరముల్ ♦ జోడించి సద్భక్తిఁ గీర్తనలం బాడుచుని
ష్ఠవాక్కుసుమహా ♦ ర్తంబంధ్వస దోఁచ్చఁ బ్రతిష్ఠను జే
సెన్ సీతో వాహనముతో ♦ వన్ వెల్గునద్దేవునిన్.

తా. అట్టులాశ్లేగ్రింబును సన్నుతించుచు నొకసు
ముహూర్తంబున విష్ణుని, లక్ష్మీసాయ సహితం
బుగాఁ బ్రతిష్ఠ యొనరించెను.

ఉ॥ చాలదినంబు లైనతరి ♦ స్వామి యొకానొక
నాఁడు కొండపై నాలనుగాచువానికల ♦ యందునఁ
గస్పడి తట్టిలేపి "గో! పాలక ! వేటమార్గమున ♦
వచ్చితి మిచ్చటికే మిచ్చియున్ మేలగు నీకు" నంచు
ను డ ♦ నన్ మనునాఁడు గొల్లఁ డెంతయున్॥

తా॥ కొన్ని దినంబులయిన పిదప నొకదినమున
నారాయణుండొక గొల్లవాని స్వప్నంబున కరుదెం
చి వేటమార్గమున లక్ష్మితోఁ గూడ నచ్చటకు
విచ్చేసితినని చెప్పఁగా నాగోపాలుఁడు తత్క్షణంబున

ఉ. అబ్బురమంది చిత్తమున ♦ యానగమంత
యుఁ గాంచి నాకుఁ జో! గొబ్బునఁ జూచి యావా
మున ♦ కుంఠిత తేజు, యశోవిహారు నో[illegible]। యు
టంచు వెంట నెజో ♦ హా కొనరించి గ[illegible]ల్లుఖుం

ము నై నిబ్బరమొప్పనక్క ; సేవకులకుఁ దీవరిం
చి వెంటియున్.

తా॥ వాఁడాశ్చర్యశతంబులయి యుఁ బఠించి తుద
కొక్కచోట నద్దేవుఁ గని నమస్కరించి యాసుద్ది
నెల్లరకు నెఱుంగఁజేసి

మ. కమలేశుండిబుగ భూతలేంద్రునకు సింగాధర
దగఁ జెప్పిన। శ్వాసయాత్మాగతి యద్భుతంబు వడి
దే • ఘనఁ గాంచనుహ్మారకుఁ । నసపుఁ జేయకవ
ప్పెయామహిమనం • తఁ జూచి యావెంటఁ గట్టి
సముల్ మన్నగుఁ గార్యముల్ నెఱపెఁ గొండఁ
మొందుగఁ గెందుగఁ

ఈసమాచార మంతయు నారాజన కెఱిఁగించిన
నాతండు తపవాసించ కున్మార్కెతెంచి వేంకటే
శ్వరునకు నాలయంబుఁ గట్టించి సపర్యల కేర్పాటు
లంగావించినిమొ

గీ. ఈకృతిఁ జదువువారల • కింపుతోడ
నాలకించినవారల • కనుపమాన
భాగ్యభోగాదులలరు పా • పములుగూలు
చేకుఁగు నిష్టమనోరథ , సిద్ధికతము.

సంపూర్ణము.

10699